


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 266 | 20 ఫిబ్రవరి 2025 | వెల -1 పేజీలు -8

## ప్రకృతి విపత్తులకు గురైన రాష్ట్రాలకు కేంద్రం సాయం రూ.1554.99 కోట్లలో ఏపీకి రూ.608.08 కోట్లు కేటాయింపు

మోదీ, అమిత్ షాలకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం చంద్రబాబు



అమరావతి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
గతేడాది ప్రకృతి వైపరీత్యాలతో అతలాకుతలమైన ఏపీకి కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని హై లెవల్ కమిటీ రూ.608.08 కోట్లు మంజూరు చేయడం తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఏపీ ప్రజల తరఫున ప్రధాని

2

## కీలక బాధ్యతలు అప్పగించిన వైస్సార్సీపీ పార్టీ అధినేత జగన్

వైస్సార్సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా

# పూడి శ్రీహరి

# కష్టానికి దక్కిన ప్రతిఫలం



అమరావతి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
గత ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తరువాత పార్టీ, క్యాడర్‌ను క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంపై దృష్టి సారించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ అగ్ర నాయకత్వం. ఇందులో భాగంగా ఇప్పటికే పలు నియోజకవర్గాలకు కొత్త ఇన్‌ఛార్జీలను నియమించింది. ఈ ప్రక్రియ మరింత ఊపందుకుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి.. వన్ నేషన్- వన్ ఎలక్షన్ కాన్సెప్ట్‌ను తెర మీదికి తీసుకొచ్చిన నేపథ్యంలో దేశంలో జమిలి ఎన్నికలు జరగొచ్చంటూ వార్తలు వస్తోన్న నేపథ్యంలో ఇప్పటినుంచే పార్టీ బలోపేతంపై వైఎస్ జగన్ దృష్టి సారించారు. ఇప్పటికే రీజినల్ కోఆర్డినేటర్లను అపాయింట్ చేశారు. పార్టీ సీనియర్ నేతలకు ఆ బాధ్యతలను అప్పగించారు. భారీగా మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టారు. ఎన్నికలకు ముందు ఈ హోదాలో పని చేసిన వాళ్లలో కొందరిని కొనసాగించినప్పటికీ- వాళ్లు పర్యవేక్షించిన ప్రాంతాలు మారాయి. ఈ మార్పులు చేర్పులను మరింత వేగవంతం చేశారు జగన్. ఇప్పటికే పలువురు నాయకులకు రాష్ట్రస్థాయి పదవులు ఖరారు చేశారు. జిల్లాలకు అధ్యక్షులనూ నియమించారు. ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధుల నియామకాలు కొనసాగుతున్నాయి. బూత్ స్థాయి వరకు కమిటీల నియామకంపై కసరత్తు పూర్తవుతోంది. పార్టీపరంగా ఇప్పుడు తాజాగా మరో రెండు పదవులను భర్తీ చేశారు జగన్. ఈ క్రమంలో- పార్టీ సీనియర్ నాయకుడు పూడి శ్రీహరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులు అయ్యారు. ప్రధాన కార్యదర్శి హోదాలో మీడియా బాధ్యతలను పర్యవేక్షిస్తారు. ఇదివరకు వైఎస్ జగన్ ప్రభుత్వ హయంలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా (సీపీఆర్ఓ)గా పని చేసిన అనుభవం వృత్తిరీత్యా జర్నలిస్ట్. వివిధ మీడియా సంస్థల్లో సుదీర్ఘకాలం పాటు పని చేశారు. చీఫ్ న్యూస్ కోఆర్డినేటర్, కాలమిస్ట్, న్యూస్ ప్రజెంటర్‌గా గుర్తింపు ఉంది. గతంలో వైఎస్ జగన్ నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్రపై అడుగడుగునా అంతరంగం పేరుతో పుస్తకాన్ని సైతం రాశారు. ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గానికి చెందిన కేవీ రమణారెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా అపాయింట్ అయ్యారు 'వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పార్టీలో కీలక పాత్ర పోషించిన శ్రీహరిని గుర్తిస్తూ అత్యంత ప్రాధాన్యత కలిగిన పార్టీ ప్రధాన కార్యదర్శి (మీడియా) గా నియమించడం పట్ల వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి

## ఢిల్లీ నూతన సీఎంగా రేఖా గుప్తా... మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం

రేఖా గుప్తా సీఎంగా ఏకగ్రీవ నిర్ణయం

డిప్యూటీ సీఎంగా పర్వేశ్ వర్మ...

స్పీకర్ గా విజయేంద్ర గుప్తా!

ఢిల్లీ
ఢిల్లీ కొత్త సీఎం ఎవరన్న ఉత్కంఠకు బీజేపీ హైకమాండ్




## మాజీ సీఎం జగన్ గుంటూరు మిర్చి యార్డ్ పర్యటనపై కుట్ర జరుగుతోంది- వైసీపీ

గుంటూరు( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
నిన్న విజయవాడలో పర్యటించి సబ్ జైలులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించిన ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్

2




## మిర్చి రైతుల కోసం కేంద్రమంత్రికి చంద్రబాబు లేఖ

ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలంటూ మంత్రి శివరాజ్ సింగ్ కు లేఖ

మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద వెంటనే మిర్చి పంటను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి

రైతులు అమ్ముకునే ధరకు, సాగు వ్యయానికి మధ్య పొంతన ఉండటం లేదని వ్యాఖ్య

అమరావతి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలంటూ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శివరాజ్ సింగ్ కు లేఖ రాశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రైతులను ఆదుకోవాలని కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతుల నుంచి వెంటనే మిర్చి పంటను కొనుగోలు చేయాలని అన్నారు. ఈ నెల 14న ఢిల్లీలో మిర్చి రైతుల పరిస్థితి, ధరల పతనంపై జరిగిన సమావేశం వివరాలను చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను కూడా సమర్పించినట్లు



2

## త్వరలో పీఎం కిసాన్ 19వ విడత నిధుల విడుదల

ఫిబ్రవరి 24న విడుదల కానున్న పీఎం కిసాన్ నిధులు

రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున నిధుల జమ

19వ విడతలో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం

ఢిల్లీ
రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అన్నదాతలకు పెట్టుబడి సాయం కింద అందించే పీఎం కిసాన్ పథకం 19వ విడత నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది. ఫిబ్రవరి 24న రూ.2 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. బీహార్‌లోని భాగల్పూర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర

2

## టీటీడీ సేవలను సరళీకృతం చేస్తాం: నారా లోకేశ్

శ్రీవారి దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు

దర్శనానికి భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామన్న లోకేశ్

టీటీడీ సేవలు ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని వ్యాఖ్య

తిరుమల( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
తిరుమల శ్రీవారి దర్శనానికి ప్రతి రోజు 60 వేలకు పైగా భక్తులు వస్తున్న సంగతి తెలిసిందే. భారీ సంఖ్యలో భక్తులు వస్తుండటంతో దర్శనానికి సంబంధించి ఇబ్బందులు

2




## చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్ కు జగన్ పరామర్శ

### రంగరాజన్ కుటుంబంపై దాడి బాధాకరమని వ్యాఖ్య

హైదరాబాద్ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం కలిగించింది. రంగరాజన్‌పై జరిగిన

2



# మిర్చి రైతుల కోసం కేంద్రమంత్రికి చంద్రబాబు లేఖ

సీఎం గుర్తు చేశారు. గత పదేళ్లలో మిర్చి ఉత్పత్తి, ధరల వివరాలను కూడా లేఖలో తెలిపారు. ఈ మధ్య మిర్చి ధరలు బాగా పడిపోయాయని చంద్రబాబు పేర్కొన్నారు. సాధారణ మిర్చి క్వింటాల్ కు రూ. 11 వేలు, ప్రత్యేక వెరైటీ మిర్చి క్వింటాలు రూ. 13 వేలకు పడిపోయిందన్నారు. ఆ ధర గతంలో రూ. 20 వేలుగా ఉండేదన్నారు. విదేశాలకు మిర్చి ఎగుమతి తగ్గిపోవడం కూడా ఈ పరిస్థితికి ఒక కారణమని అన్నారు.

మిర్చి ధరలు బాగా తగ్గిపోవడంతో రైతులకు ఆర్థిక కష్టాలు తప్పడం లేదన్నారు. రైతులు అమ్ముకునే ధరకు, సాగు వ్యయానికి మధ్య పొంతన ఉండటం లేదన్నారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా 100 శాతం నష్టాన్ని కేంద్రం భరించాలని విజ్ఞప్తి చేశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు.

# రూ.1554.99 కోట్లలో ఏపీకి రూ.608.08 కోట్లు కేటాయింపు
## మోదీ, అమిత్ షాలకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం చంద్రబాబు

నరేంద్ర మోదీకి, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ప్రకృతి విపత్తు బాధిత రాష్ట్రాలకు ప్రకటించిన రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.08 కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు అంటూ చంద్రబాబు సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర హై లెవల్ కమిటీ ప్రకటనను కూడా పంచుకున్నారు.

# టీటీడీ సేవలను సరళీకృతం చేస్తాం: నారా లోకేశ

తలెత్తుతున్నాయి. క్యూ కాంప్లెక్స్ లలో గంటల తరబడి భక్తులు వేచి ఉండాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. టికెట్ బుకింగ్, ఆలయ సర్వీసులను సరళీకృతం చేస్తామని తెలిపారు. టీటీడీ ఆన్ లైన్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని... భక్తులను ఆలయాలకు మరింత చేరువ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుపతిలో జరుగుతున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో రెండో రోజు కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్ కు జగన్ పరామర్శ

దాడిని ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అనేక మంది ప్రజా ప్రతినిధులు, నేతలు, ప్రముఖులు ఖండించారు. పలువురు ప్రముఖులు రంగరాజన్‌ను పరామర్శించారు. తాజాగా ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి బుధవారం రంగరాజన్‌ను పరామర్శించారు. రంగరాజన్‌కు ఫోన్ చేసిన వైఎస్ జగన్ దాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్న రంగరాజన్ కుటుంబంపై దాడి బాధాకరమని అన్నారు.

ఇటీవల చిలుకూరు బాలాజీ ఆలయ సమీపంలోని రంగరాజన్ నివాసానికి వెళ్లిన కొందరు వ్యక్తులు రామరాజ్యంకు మద్దతు ఇవ్వాలని కోరగా, అందుకు ఆయన నిరాకరించడంతో దాడికి పాల్పడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో తెలంగాణ ప్రభుత్వం ఘటనపై సీరియస్ అయ్యింది. ఈ క్రమంలో ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటికే పలువురు నిందితులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# మాజీ సీఎం జగన్ గుంటూరు మిర్చి యార్డ్ పర్యటనపై కుట్ర జరుగుతోంది- వైసీపీ

నేడు గుంటూరులో పర్యటించనున్నారు. కానీ వైసీపీ అధినేత జగన్ గుంటూరు మిర్చియార్డు పర్యటనపై సందిగ్ధత నెలకొంది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మిర్చి యార్డుకు వెళ్లడం, రాజకీయ కామెంట్లు చేయడం, మైకులో మాట్లాడటం నిషేధమని పోలీసులు చెబుతున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలుంటాయని పోలీసులు వైసీపీ నేతల్ని హెచ్చరిస్తున్నారు.

జగన్ మిర్చి యార్డ్ పర్యటనపై కుట్ర జరుగుతోంది..

గుంటూరు: వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుంటూరు మిర్చి యార్డ్ పర్యటనపై కుట్ర జరుగుతోందని పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆరోపించారు. మాజీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మిర్చి యార్డ్ పర్యటనకు ఎలాంటి ఎన్నికల కోడ్ వర్తించదు అన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని తెలుసు. కానీ మేం ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేదు. ఎలాంటి ప్రచారం సైతం చేయట్లేదు. ఇంకా చెప్పాలంటే మిర్చి యార్డులో మైకు కూడా వాడటం లేదని అంబటి రాంబాబు స్పష్టం చేశారు.

మాజీ సీఎం పర్యటనకు సెక్యూరిటీ ఇవ్వరా..

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఇవ్వాల్సిన సెక్యూరిటీ పోలీసులు ఇచ్చి తీరాల్సిందే అన్నారు. ఎన్నికల కోడ్ సాకుతో జగన్ పర్యటనను ఇబ్బంది పెడితే వాళ్లే ఇబ్బంది పడతారని.. పోలీస్ అధికారులు ఇది గుర్తుంచుకోవాలని అంబటి రాంబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మిర్చి ధర సగానికి సగం పడిపోయింది. దాంతో మిర్చి రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వైఎస్ జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో గిట్టుబాటు ధర లేని పంటల్ని సైతం జగన్ ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వంలో రైతులకు ఏ పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని ఆరోపించారు.

# దావోస్‌లో జరిగిన చర్చల్లో భాగంగా ఎపికి వచ్చిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు



_అమరావతి,

రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున ప్రమోట్ చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగవుతోంది. 2028-29 నాటికి రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి..తద్వారా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం సాగయ్యేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వ ఆ దిశగా ప్రయత్నాలు చేస్తోంది. రైతు సాధికార సంస్థ ద్వారా ప్రకృతి సేద్యం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తోంది. మరోవైపు ఈ రంగంలో ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మరోవైపు రైతుకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు వివిధ సంస్థలతో కలిసి పనిచేయనుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల దావోస్ పర్యటనలో పలు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో ఎపితో కలిసి పనిచేసేందుకు రావాలని పలు సంస్థలను ఆహ్వానించారు. ఈ క్రమంలో నాడు చంద్రబాబుతో భేటీ అయిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు ఎపికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు. పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఛైర్మన్ క్రేయిగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వైజర్ గినా మెగ్‌కార్తీ, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా ముఖ్యమంత్రితో సచివాలయంలో సమావేశం అయ్యారు. దావోస్ సమావేశానికి కంటిన్యూ మీటింగ్‌గా జరిగిన నేటి సమావేశంలో రానున్న రోజుల్లో కలిసి పనిచేసే అంశాలపై చర్చించారు. ప్రకృతి వ్యవసాయం, భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం, రైతు నుండి వినియోగదారు వరకు ఎండ్-టు-ఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొందించడం, మార్కెట్ డెవలప్‌మెంట్, ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ఈ సంస్థలు సహాయపడనున్నాయి. పబ్లిక్, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్థిక సాయాన్ని అందిచేందుకు సహకారాన్నిస్తాయి. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రమోట్ చేస్తాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన రైతు సాధికార సంస్థతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థలు ఎంవోయూ చేసుకోనున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అవకాశాలను, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను, ప్రస్తుత పరిస్థితులను ఆ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని....ఆరోగ్యంపై శ్రద్ధపెరుగుతోందని అన్నారు. తాము తీసుకునే ఆహారంపై వారు అవగాహన కోరుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తుల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది కీలకం కానుందని అన్నారు. ఆ దిశగా తాము రైతులను, ఉత్పత్తి దారులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రకృతి సేద్యం తన కల అని చెప్పిన సిఎం....రైతుల్లో చైతన్యం తెచ్చి అనుకున్న లక్ష్యాలను సాధిస్తాం అని అన్నారు. దీనికి సహకరించాల్సిందిగా ఆ సంస్థల ప్రతినిధులను కోరారు

# ఢిల్లీ నూతన సీఎంగా రేఖా గుప్తా... మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం

తెరదించింది. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా పేరును ఖరారు చేశారు. రేఖా గుప్తా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. రేఖా గుప్తా గతంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ఆమె ప్రఖ్యాత ఢిల్లీ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేశారు. కాగా, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మ సీఎం రేసులో ముందున్నారంటూ వార్తలు వినిపించాయి. అయితే, అనూహ్య రీతిలో బీజేపీ అధిష్ఠానం రేఖా గుప్తాను సీఎంగా ఎంపిక చేసింది. ఈ సాయంత్రం ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇక, కేజ్రీవాల్ ను మట్టికరిపించడంద్వారా పెను సంచలనం సృష్టించిన పర్వేశ్ వర్మను డిప్యూటీ సీఎం పదవి వరించింది. స్పీకర్ గా విజయేంద్ర గుప్తాను ఎంపిక చేశారు. రేపు సీఎంతో పాటు ఆరుగురు క్యాబినెట్ మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయి. 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. దాంతో రేపటి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. రేపు మధ్యాహ్నం 12.35 గంటలకు ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలుస్తోంది.

# ఇకపై నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం: నారా లోకేశ నిర్ణయం

కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి

ఎన్నికల్లో గెలిచాం, తిరుగులేదనే ధోరణి సరికాదు. నిత్యం ప్రజల్లో ఉండాలి. మంగళగిరిలో నేను 91వేల మెజార్టీతో గెలిచా. నాకు ఎంత పని ఒత్తిడి ఉన్నా మంగళగిరి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నా. బాధ్యత పెరిగింది. కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి. అలకలు మానుకుని నాయకులు సమిష్టిగా పనిచేయాలి. గత ఐదేళ్లలో మనం అనేక కష్టాలు ఎదుర్కొన్నాం. అక్రమ కేసులు పెట్టారు, లాఠీఛార్జి చేశారు. అవన్నీ మర్చిపోకూడదు.

వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

పార్టీ ఏ కార్యక్రమం పిలుపునిచ్చినా కలిసికట్టుగా పనిచేయాలి. ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి. వైసీపీ నేతలు రెడ్ బుక్ గురించి మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులు ప్రజలను, మనల్ని ఇబ్బంది పెట్టారు. తప్పుచేసిన వారిని పద్ధతి ప్రకారం చట్టపరిధిలో శిక్షిస్తాం. వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

కార్పొరేటర్ల తో సమావేశమైన నారా లోకేశ్

కార్యకర్తలతో సమావేశం అనంతరం మంత్రి నారా లోకేశ్ తిరుపతి నగర కార్పొరేటర్లతో సమావేశం అయ్యారు. వార్డుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు

# రాష్ట్రంలో జీబీఎస్‌తో మరో మరణం నమోదు

## ఏపీలో కలకలం రేపుతున్న జీబీఎస్
## గుంటూరు జీజీహెచ్‌లో మరో మహిళ మృతి
## రెండో జీబీఎస్ మరణంగా ధ్రువీకరించిన వైద్యులు

గుంటూరు

గుంటూరు సర్వజన ఆసుపత్రిలో (జీజీహెచ్)లో ఈ నెల 2న గులియన్ బారీ సింద్రోమ్ (జీబీఎస్) లక్షణాలతో చేరిన షేక్ గౌహర్ జాన్ అనే మహిళ బుధవారం మరణించారు. ఈ ఆసుపత్రిలో జీబీఎస్ సంబంధిత మరణం ఇది రెండవదని వైద్యులు ధ్రువీకరించారు.

ఇంతకు ముందు, ప్రకాశం జిల్లాకు చెందిన కమలమ్మ కూడా ఇదే ఆసుపత్రిలో జీబీఎస్‌కి చికిత్స పొందుతూ మరణించింది. గుంటూరు జీజీహెచ్‌లో మరికొందరు జీబీఎస్ రోగులు చికిత్స పొందుతున్నారు. రాష్ట్రంలో జీబీఎస్ కేసులు పెరుగుతున్నట్లు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆరోగ్య అధికారులు, మంత్రులు జీబీఎస్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇస్తున్నప్పటికీ, రాష్ట్రంలో జీబీఎస్ కేసులు క్రమంగా పెరుగుతుండటం, రెండు మరణాలు సంభవించడంతో ప్రజల్లో కలకలం రేగుతోంది.

# వారికి ప్రజల మధ్య తిరిగే అర్హత లేదన్న షర్మిల

విజయవాడ



నేరస్థులను, దౌర్జన్యం చేసిన వాళ్లను జైలుకు వెళ్లి పరామర్శించే జగన్?కి, అసెంబ్లీకి వెళ్లేందుకు ముఖం చెల్లదని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి వెళ్లని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలకు ప్రజా సమస్యల మీద మాట్లాడే నైతికత లేదన్నారు. జగన్ ప్రెస్ మీట్?లు పెట్టి పురాణం అంతా చెప్పే తీరిక దొరుకుతుంది, కానీ అసెంబ్లీలో పాలకపక్షాన్ని నిలదీసే ధైర్యం లేదన్నారు. జగన్ పై ఎక్స్ వేదికగా షర్మిల విమర్శలు గుప్పించారు. వెంటనే రాజీనామాలు చేయాలి : ప్రజలు 11 మందిని గెలిపిస్తే శాసనసభకు రాకుండా నీతుల చెబుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజల మధ్య తిరిగే అర్హత లేదని ఆక్షేపించారు. ఈ సారి కూడా అసెంబ్లీకి వెళ్లే దమ్ము లేకుంటే వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామాలు చేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై సీఎం చంద్రబాబు చిత్తశుద్ధి నిరూపించుకోవాలని వైఎస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. బడ్జెట్?లో సూపర్ సిక్స్ పథకాలకు అగ్రభాగం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని పథకాలను ఈ ఏడాది నుంచే అమలు చేయాలని సూచించారు.

# వైసీపీ ప్రధాన కార్యదర్శిగా పూడి శ్రీహరి

## పార్టీ బలోపేతంపై మాజీ సీఎం వైఎస్ జగన్ దృష్టి

**అమరావతి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మీడియా) గా పూడి శ్రీహరి నియమితులయ్యారు. విశాఖ జిల్లా నుంచి జర్నలిస్టుగా కెరీర్ ను ప్రారంభించి వై ఎస్ జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న కాలంలో సీపీ ఆర్వోగా శ్రీహరి చేశారు. అంతకుముందు సాక్షి చానెల్ ఇన్ పుట్ ఎడిటర్ గా కీలక బాధ్యతల్ని విజయవంతంగా చేపట్టారు. ఇప్పుడు ఆయనకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మీడియా) గా జగన్ నియమించారు. విధుల పట్ల అంకిత భావంతో పట్టుదలతో పని చేసి వైఎస్సార్ సిపి గత ఎన్నికల్లో విజయంలోనూ, ప్రతిపక్షంగా పని చేయడంలో శ్రీహరి కీలక











పాత్ర పోషించారు గత ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తరువాత డీలా పడ్డ పార్టీ, క్యాడర్‌ను క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంపై దృష్టి సారించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ అగ్ర నాయకత్వం. ఇందులో భాగంగా ఇప్పటికే పలు నియోజకవర్గాలకు కొత్త ఇన్‌ఛార్జీలను నియమించింది. ఈ ప్రక్రియ మరింత ఊపందుకుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి.. వన్ నేషన్- వన్ ఎలక్షన్ కాన్సెప్ట్‌ను తెర మీదికి తీసుకొచ్చిన నేపథ్యంలో దేశంలో జమిలి ఎన్నికలు జరగొచ్చంటూ వార్తలు వస్తోన్న నేపథ్యంలో ఇప్పటినుంచే పార్టీ బలోపేతంపై వైఎస్ జగన్ దృష్టి సారించారు. ఇప్పటికే రీజినల్ కోఆర్డినేటర్లను అపాయింట్ చేశారు. పార్టీ సీనియర్ నేతలకు ఆ బాధ్యతలను అప్పగించారు. భారీగా మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టారు. ఎన్నికలకు ముందు ఈ హోదాలో పని చేసిన వాళ్లలో కొందరిని కొనసాగించినప్పటికీ- వాళ్లు పర్యవేక్షించిన ప్రాంతాలు మారాయి. ఈ మార్పులు చేర్పులను మరింత వేగవంతం చేశారు జగన్. ఇప్పటికే పలువురు నాయకులకు రాష్ట్రస్థాయి పదవులు ఖరారు చేశారు. జిల్లాలకు అధ్యక్షులనూ నియమించారు. ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధుల నియామకాలు కొనసాగుతున్నాయి. బూత్ స్థాయి వరకు కమిటీల నియామకంపై కసరత్తు పూర్తవుతోంది. పార్టీపరంగా ఇప్పుడు తాజాగా మరో రెండు పదవులను భర్తీ చేశారు జగన్. ఈ క్రమంలో- పార్టీ సీనియర్ నాయకుడు పూడి శ్రీహరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులు అయ్యారు. ప్రధాన కార్యదర్శి హోదాలో మీడియా బాధ్యతలను పర్యవేక్షిస్తారు. ఇదివరకు వైఎస్ జగన్ ప్రభుత్వ హయంలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా (సీపీఆర్ఓ)గా పని చేసిన అనుభవం ఉందాయనకు. వృత్తిరీత్యా జర్నలిస్ట్. వివిధ మీడియా సంస్థల్లో సుదీర్ఘకాలం పాటు పని చేశారు. చీఫ్ న్యూస్ కోఆర్డినేటర్, కాలమిస్ట్, న్యూస్ ప్రజెంటర్‌గా గుర్తింపు ఉంది. గతంలో వైఎస్ జగన్ నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్రపై అడుగడుగునా అంతరంగం పేరుతో పుస్తకాన్ని సైతం రాశారు. ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గానికి చెందిన కేవీ రమణారెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా అపాయింట్ అయ్యారు. . ఇప్పుడు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పార్టీలో కీలక పాత్ర పోషించిన శ్రీహరిని గుర్తిస్తూ అత్యంత ప్రాధాన్యత కలిగిన పార్టీ ప్రధాన కార్యదర్శి (మీడియా) గా నియమించడం పట్ల వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి



# ఉత్తరాంధ్ర పబ్లిక్‌రూల్ న్యూస్

## ఫార్మర్ రిజిస్ట్రీపై రైతులకు అవగాహన

### ఆధార్ వలె ప్రతీ రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యఉండాలి

### వ్యవసాయ అధికారి ఎం. వాసుదేవరావు

**మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**





వ్యవసాయం చేసే ప్రతి రైతుకు ఆధార్ కార్డు వలె ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఎం వాసుదేవరావు అన్నారు. బుధవారం మండలంలో డి. గొట్టివాడ, ఎం. కోడూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆధార్ కార్డు వలె ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించడం జరుగుతన్నదని, ఒక్క సారి రైతు పేరు మీద సంఖ్య నమోదు అయితే జీవిత కాలం అదే సంఖ్యను వినియోగించు కోవచ్చునని తద్వారా ప్రభుత్వ పథకాలు పొందేందుకు అవకాశం ఉంటుందని సూచించారు.రైతులు ఆధార్ కార్డుకి అనుసంధానం చేసిన చరవాణి, భూమిపట్టా వివరాలు (1 బి ) తీసుకొని దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి 11 అంకెల విశిష్ట సంఖ్యను పొందాలని రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరిచే ప్రతి పథకానికి ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరిగా ప్రతీ రైతు పొందాలని, ఈ సంఖ్య ద్వారా రైతులు బ్యాంకుల నుండి పంట ఋణాలను, పంటల భీమా పథకాలు, పంటనష్టం సంభవిస్తే ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి రాయితిలు పొందవచ్చునని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎంకిసాన్ పథకం ద్వారా రైతులకు చేస్తున్న ఆర్థిక సహాయం అందాలన్న, రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలు పరచబోయే అన్నదాత సుఖీభవ పథకం వర్తించాలన్న ఈ విశిష్ట సంఖ్యను ప్రతి రైతు ఫార్మర్ రిజిస్టర్ 'తప్పనిసరిగా ఉండాలని రైతులకు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో ఎల్. లక్ష్మి, వి. కమల ఇరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**


జిల్లాలో ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రతా సమన్వయ కమిటీ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర లైటింగు ఏర్పాటు చెయ్యాలని, స్పీడ్ బ్రేకర్లు దగ్గర కలర్ పెయింటింగ్ వెయ్యాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రాష్ట్ర, జాతీయ రహదారులలో జరిగిన రోడ్డు ప్రమాధాలు, ప్రమాదం వలన చనిపోయిన వారి సమగ్ర వివరాలను మరియు మండలాల వారిగా తదుపరి జరిగే సమావేశానికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాల వలన చనిపోయిన వారికి పరిహారం త్వరతగతిన అందేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఏ కారణం వలన జరుగుతున్నాయో ప్రమాద స్థలానికి వెళ్లి పరిలించాలన్నారు. హెల్మెట్ వినియోగం తప్పనిసరి చేయాలని, ధరించని వారికి అపరాధ రుసుము వసూలుచేయాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం, అతివేగం వలన జరిగే ప్రమాదాల గురించి అందరికీ అవగాహన కల్పించాలని, పోస్టర్లను అతికించాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కూడళ్లలోను, తరచు ప్రమదాలు జరిగే ప్రదేశాల వద్ద సి.సి. టి వి కెమెరాలను ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రజలు స్పందించి క్షతగాత్రులను తక్షణమే దగ్గరలోని ఆసుపత్రిలో చేర్పించాలని తెలిపారు. ప్రమాదాలలో గాయపడిన వారిని సకాలంలో ఆసుపత్రిలో చేర్చి వైద్యం అందేలా చూసే వారికీ అవార్డులను ప్రకటించాలని, ఇందుకు స్థానిక ఎంపీడీఓ, ఎస్హెచ్ఓల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదకర రహదారులు, మలుపుల వద్ద ముందుగా గుర్తించే ప్రమాద హెచ్చరికల బోర్డులను ఏర్పాటుచేయాలన్నారు. ట్రాఫిక్ ను నియంత్రించేందుకు జంక్షన్ల వద్ద సిగ్నల్ లైట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో రహదారి ప్రమాదాలను పూర్తిగా నివారించాలని, ఇందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం రావాలని, ఇందుకు అవసరమైన ర్యాలీలను, ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు

జిల్లా రవాణా శాఖ అధికారి వి. మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని కృషి చేస్తామన్నారు. ఇప్పటికే హెల్మెట్ ధారణ చేయనివారిని, స్పీడ్ గా వాహనాలు నడిపే వారిని, రాంగ్ రూట్ లలో నడిపే వారిని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిని గుర్తించి అపరాధ రుసుమును విధించడం జరుగుతుందని తెలిపారు. రహదారి భద్రతపై ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని, లారీ, ఆటో డ్రైవర్లు, ఆర్టిసి డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ యంత్రాంగం తో సమన్వయం చేసుకుంటూ అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పి రవి కుమార్, జిల్లా ట్రాఫిక్ రికార్డు బ్యూరో డి ఎస్పీ వి.మోహన్ రావు, రోడ్లు భవనాల శాఖ డి ఇ విద్యా సాగర్, జి వి ఎమ్ సి అధికారులు, జాతీయ, రాష్ట్ర రహదారుల అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, పోల్సి ఇన్స్పెక్టర్లు, ఇతర శాఖాధికారులు, కమిటి సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2 ఘాట్‌రోడ్ జంక్షన్ మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం...

**మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



మండలంలో ఘాట్ రోడ్ జంక్షన్ లో వెలసియున్న మోదకొండమ్మ అమ్మవారి పాదాల తీర్థ మహోత్సవం మార్చి 2న ఆదివారం నాడు నిర్వహిస్తున్నట్లు, వర్తక సంఘం,ఆటో యూనియన్ నిర్వాహకులు తెలిపారు.అదే రోజు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు, గుర్రపు పందేలు, ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం నేలవేషములు తప్పెటగుళ్ళు ఊరేగింపు కార్యక్రమం. నిర్వహిస్తున్నట్లు తెలిపారు, రాత్రికి జిల్లాలో పేరెన్నిక గన్న కళాకారులతో డాన్స్ బేబీ డాన్స్. డాన్స్ మస్తీ అను సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# మెరుగైన వైద్యం కోసం రోగులను ఆసుపత్రికి తరలింపు

**మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



మండలంలో దొర్ల సురవరం గ్రామం నుండి 36 మంది పేషెంట్లను మెరుగైన వైద్యం కోసం కస్పాజగన్నాధపురం బానోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామి దేవాలయం,వ్యవస్థాపకులు, చైర్మన్ రాపేటి రామకొండారావు మాస్టర్ ఆధ్వర్యంలో బుధవారం తగరపువలస అనిల్ నీరు కొండ ఆసుపత్రి కి తరలించారు.రోగులకు ఉచిత వైద్యం అందించడంతో పాటు మందులను కూడా సరఫరా చేస్తారని అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సాగరం సర్పంచ్ కోట్ని జయమ్మ సన్యాసి నాయుడు,గుమ్మాల అప్పలనాయుడు గ్రామ పెద్దలు పాల్గొన్నారు




# ఎమ్. ఎస్. ఎమ్. ఈ సర్వే కు వ్యాపారస్తులు సహకరించాలి





బుచ్చయ్యపేట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈ సర్వేకు వ్యాపారులు సహకరించాలని బుచ్చయ్య పేట మండల ఎంపీడీవో వి. విజయలక్ష్మి కోరారు. మండలంలోని రాజాం, తురకలపూడి, సీతయ్యపేట తదితర ప్రాంతాల్లో బుధవారం ఎంపీడీవో విజయలక్ష్మి మరియు సచివాలయాల సిబ్బంది ఎమ్ఎస్ఎమ్ఈ సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ మండల పరిధిలో చిన్న దుకాణాలు మొదలుకొని పెద్దస్థాయి పరిశ్రమల వరకు వాటియెక్క వివరాలను ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే అండ్ సపోర్ట్ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే ద్వారా అవసరమైన సంస్థలకు స్టాండప్ ఇండి యా, సీజీటీఎంఎస్ఈ, పీఎమ్ఈజీపీ, పీఎమ్ఎఫ్ ఎంఈ, ముద్ర, పీఎమ్ విశ్వకర్మ తదితర ప్రభుత్వ పథకాల కింద రుణాలు మంజూరు చేస్తారన్నారు. అవసరమైన సంస్థలకు జెడ్ఈడీ, ఐఎస్ఒ 9001, ఐఎస్ఐ మొదలైన నాణ్యత ప్రమాణాలకు సంబందించిన ధృవపత్రాలు పొందడంలో సహాయపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాం పంచాయతీ సెక్రటరీ సూర్యనారాయణ, ,సీతయ్యపేట గ్రామపంచాయతీ సెక్రెటరీ సురేష్ , తురకలపూడి పంచాయతీ సెక్రటరీ సిహెచ్ ఆర్ ఎం సత్యనారాయణ, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజాం సచివాలయం సర్వేయర్ డిప్యుటేషన్ రద్దు చేయాలి

రాజాం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



రాజాం సచివాలయం సర్వేయర్ గారి డిప్యుటేషన్ రద్దు చేసి, యధావిధిగా రాజాం సర్వేయర్ గా విధుల్లోకి నిర్వహించాలని.రాజాం గ్రామం ప్రజలు కోరుతున్నాను. ఈ సందర్భంగా వర్డు నెంబర్ ఆకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజాం గ్రామం లో సుమారు 1400 వ్యవసాయ భూముల ఖాతాలు వున్నాయి. గత ప్రభుత్వం ద్వారా రీ సర్వే లో గల లోపాలు గుర్తించి, గ్రామ సభ మరియు రెవిన్యూ సదస్సుల ద్వారా రైతులను దరఖాస్తులు పెట్టుకోమని ప్రభుత్వం ప్రకటించింది. స్థానిక సచివాలయం సర్వేయర్, వి.ఆర్.వో.సమస్యల పరిష్కారం కొరకు భూములు సర్వే చేసి రైతులు కు బాసటగా ఉ ంటున్న తరుణం లో జిల్లా సర్వే డిపార్ట్మెంట్ ఏ.డి.మా సచివాలయ సర్వేయర్ ని కశింకోట మండలం తీడ గ్రామం సచివాలయం కు డిప్యుటేషన్ పై బదిలీ చేసారు. ఇప్పుడు రాజాం రెవిన్యూ లో భూముల సమస్యలు పరిష్కారం అయ్యే ప్రయత్నం లో అధికారుల నిర్ణయం వలన రైతులు ఇబ్బందులు పడుతుంటారు. జిల్లా అధికారులు ఈ విషయమై సర్వేరు బదిలీ ని రద్దు చెయ్యాలని గ్రామస్తులు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.

# విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి

## అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయనగరం, శ్రీకాకుళం మరియు మన్యం పార్వతిపురం జిల్లాల ఎస్పీలు ఇతర జిల్లాల అధికారులతో

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం




విశాఖపట్నం **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
విశాఖపట్నం రేంజ్ కార్యాలయం నుండి నిర్వహించిన ఈ సమీక్షలో గంజాయి నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%ా+=ా%), ఎన్.బి.డబ్ల్యూ అమలు, సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు మరియు పోక్సో కేసులు, హేయమైన నేరాలు సంబంధించిన కేసులు పై సమీక్ష నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్న, గంజాయి సేవిస్తున్న వారిని గుర్తించి వారిపై ప్రత్యేక షీట్స్ తయారు చేయాలన్నారు. గంజాయి ఆస్తుల స్వాధీనానికి మరియు పీ.డీ యాక్ట్ పెట్టేందుకు వివిధ గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న కేసుల పురోగతిని విశ్లేషించి, వాటి పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని డీఐజీ గారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హిట్ అండ్ రన్ కేసులలో బాధితులకు పరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు సంబంధించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. అలాగే, నేరాల నియంత్రణ, బాధితులకు న్యాయం కల్పించే దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పోక్సో, మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి కేసులను త్వరగా విచారణకు తీసుకువెళ్లాలని, బాధితులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలోని 5 జిల్లాల ఎస్పీలు శ్రీ తుహిన్ సిన్హా, శ్రీ వకుల్ జిందాల్, శ్రీ అమిత్ బర్దర్, శ్రీ కె.వి.మహేశ్వర్ రెడ్డి, శ్రీ ఎస్.వి.మాధవరెడ్డి, ఇతర విశాఖపట్నం రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం రోగులను ఆసుపత్రికితరలింపు...

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మండలంలో దొర్ల సురవరం గ్రామం నుండి 36 మంది పేషెంట్లను మెరుగైన వైద్యం కోసం కస్పాజగన్నాధపురం బానోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామి దేవాలయం,వ్యవస్థాపకులు, చైర్మన్ రాపేటి రామకొండారావు మాస్టర్ ఆధ్వర్యంలో బుధవారం తగరపువలస అనిల్ నీరు కొండ ఆసుపత్రి కి తరలించారు.రోగులకు ఉచిత వైద్యం అందించడంతో పాటు మందులను కూడా సరఫరా చేస్తారని అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సాగరం సర్పంచ్ కోట్ని జయమ్మ సన్యాసి నాయుడు,గుమ్మాల అప్పలనాయుడు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నాగులాపల్లిలో ఘనంగా మాజీ ఎంపి పేటకంశెట్టి అప్పలనరసింహ జయంతి వేడుకలు

మునగపాక ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)





ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో కీర్తిశేషులు పెతకంశెట్టి అప్పల నరసింహ 89వ జయంతి సందర్భంగా శాసనసభ్యులు పెతకంశెట్టి గణబాబు తనయుడు పెతకం శెట్టి మౌర్య సింహ ఆయన విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. కీర్తిశేషులు పెతకం శెట్టి అప్పల నరసింహ జయంతి సందర్భంగా మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పెతకంశెట్టి మౌర్య సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌర్య సింహ మాట్లాడుతూ.మా తాతగారు పుట్టిన ఊరులో ప్రతి ఏడాది పుట్టినరోజు ఏర్పాట్లు చేసిన నాగులపల్లి గ్రామస్తుల అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నారన్నారు.తాతయ్య గారు విగ్రహం పరిసర ప్రాంతాల్లో సిసి రోడ్లు వేయించినటువంటి ఆ ప్రాంతాన్ని అద్భుతంగా తయారుచేసినటువంటి ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తపాలెం కార్పొరేటర్ దాడి వెంకట రమేష్. మండల జనసేన పార్టీ అధ్యక్షులు. టెక్కలి పరశురాం, వైస్ ఎంపీపీ. చందాడ దేవి నాగులపల్లి గ్రామ సర్పంచ్, జామి చిన్నమ్మలు ,ఉప సర్పంచ్ గోసాల గోవింద్,టిడిపి సీనియర్ నాయకులు దాడి ముసలి నాయుడు, సుందరపు కనక అప్పారావు, కాళ్ల చంద్రమోహన్,పొలమరశెట్టి మురళి,బొడ్డేడ అప్పలనాయుడు,మల్ల నర్సింగరావు, బొడ్డేటి వెంకట్ రమణ,సుందరపు ధనలక్ష్మి,కాండ్రేగుల నూక అప్పారావు,కర్రి వస్తాల్ నాయుడు, కాయల శ్రీను పోలమరశెట్టి నవీన్ ఎల్లా రాజు కొయ్య శేషు, కొయ్య రమణ,పెంటకోట గణేష్. ఎర్ర రాము, జెర్రిపోతుల నాయుడు రాజు ఎల్లప్ప నాగేష్,దొడ్డి భాస్కర్ బద్దిరాములోకేష్, ఆడారి ప్రసాద్ పల్లా సన్యాసిరావు ఆడారి భాస్కరరావు పెదకం శెట్టి రాజు నాయుడు కుర్రి సరోజిని నాగులపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు పలమరశెట్టి నాగు మల్ల అప్పలనాయుడు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వేట జంగాపాలెంలో రోడ్డు పనులను పరిశీలించిన ఎంఎల్ఏ కొణతాల రామకృష్ణ

అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
అనకాపల్లి నియోజకవర్గం వేటజంగాలపాలెం గ్రామం కేబీ రోడ్డు పనులను ఎమ్మెల్యే కొణతాల






రామకృష్ణ రోడ్డు పనులు ఏ విధంగా అవుతున్నాయి అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.క్వారీ కాలనీ వద్ద కాలువలు నిర్మించాలని కాలనీవాసులు కోరగా కోరగా వెంటనే ఆ ప్రదేశాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పనులను వేగవంతం చేయాలని అవునుఈ సందర్భంగా ఎంఎల్ఏ కొణతాల రామకృష్ణ కి కాలనీ వాసులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# వైసీపీ ప్రధాన కార్యదర్శిగా పూడి శ్రీహరి

## విధుల పట్ల అంకిత భావంతో పట్టుదలతో పని చేసి వైఎస్సార్ సిపి గత ఎన్నికల్లో విజయంలోనూ, ప్రతిపక్షంగా పని చేయడంలో శ్రీహరి కీలక పాత్ర






Yuvajana Sramika Rythu Congress Party

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి) వైఎస్సార్సీపీ రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శి గా పూడి శ్రీహరి నియమితులయ్యారు. విశాఖ జిల్లా నుంచి జర్నలిస్టుగా కెరీర్ ను ప్రారంభించిన శ్రీహరి వై ఎస్ జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న కాలంలో సీ పీ ఆర్వోగా పని చేశారు. అంతకుముందు సాక్షి చానెల్ ఇన్ పుట్ ఎడిటర్ గా కూడా కీలక బాధ్యతల్ని విజయవంతంగా చేపట్టారు. ఇప్పుడు ఆయనకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మీడియా) గా జగన్ నియమించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురు బుధవారం ఉత్తర్వులు అందాయి. విధుల పట్ల అంకిత భావంతో పట్టుదలతో పని చేసి వైఎస్సార్ సిపి గత ఎన్నికల్లో విజయంలోనూ, ప్రతిపక్షంగా పని చేయడంలో శ్రీహరి కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పార్టీలో కీలక పాత్ర పోషించిన శ్రీహరిని గుర్తిస్తూ అత్యంత ప్రాధాన్యత కలిగిన పార్టీ ప్రధాన కార్యదర్శి (మీడియా) గా నియమించడం పట్ల వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి





# వెలసియున్న శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ పునర్నిర్మాణం



అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



అనకాపల్లి జిల్లా చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం వడ్డాది పెద బజారు వీధిలో వెలసియున్న శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ పునర్నిర్మాణం మరియు ధ్వజస్తంభం శంకుస్థాపన కార్యక్రమాం శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం జరిగింది. బుధవారం నాడు జరిగిన ఈ కార్యక్రమానికి వడ్డాది టిడిపి టౌన్ అధ్యక్షులు దొండా నరేష్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.





# మహా శివరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

## - అన్ని శాఖల అధికారులు అప్రమత్తతో పని చేయాలి
## - కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి

పిఠాపురం, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానాలకు దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్... పిఠాపురం పాదగయా క్షేత్రాన్ని సందర్శించారు. అనంతరం మహా శివరాత్రి సందర్భంగా స్నాన ఘట్టం, దర్శన మార్గాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, భోజన ఏర్పాట్లు, బందోబస్తు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు ఏర్పాటు, సాధారణ ప్రజలు, విఐపిల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, బారికేడ్ల ఏర్పాటు, భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్లు వంటి ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవాలయ, ధర్మదాయ శాఖ, రెవిన్యూ, పోలీస్, రోడ్డు మరియు భవనాలు, ఇరిగేషన్, పురపాలక, మత్స్య, వైద్య ఆరోగ్యం, తదితర శాఖల అధికారులతో కలిసి ఆలయ ప్రదేశాలను పరిశీలించి, ఏర్పాట్లపై



అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి మాట్లాడుతూ... పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానాలకు మహాశివరాత్రి సందర్భంగా వచ్చే ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. దేవాలయాలకు వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయాలని, గత కొద్దిరోజులుగా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సంఘటనల దృష్ట్యా అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలని, దేవాలయాల దగ్గరున్న స్నానాల ఘట్టాలు, ఇతర ప్రదేశాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో భక్తులకు అవసరమైన తాగునీరు, చలువ పందిర్లు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీ కారణంగా ఎటువంటి తొక్కిసలాట జరగకుండా అవసరమైన క్యూలైన్లు, బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏపీఈపీడీసీఎల్ అధికారులు ముందుగానే ఆలయాలను పరిశీలించి అధిక విద్యుత్ లోడ్ పడకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఆలయాల వద్ద అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజిన్లు అందుబాటులో ఉంచాలని, మున్సిపల్ అధికారులు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణతో పాటు పోలీస్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు పోలీసు అధికారులు చేపట్టాలన్నారు. ప్రధానంగా జిల్లాలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం లేదన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు భక్తులు, వీఐపీలు ఇతర ప్రజానీకం.. అధికారులకు సహకరించి ఆలయ నియమ నిబంధనలు తు.చా తప్పకుండా పాటించి, సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. ఆలయ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఏఎస్పీ మనిష్ పాటిల్ దేవరాజ్, ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ డీఎల్వీ.రమేష్ బాబు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, మత్స్య శాఖ అధికారి కె.కరుణాకర్ బాబు, రోడ్డు భవనాలు శాఖ ఈఈ టీ.రమేష్ కుమార్, పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం ఈవో జగన్మోహన్ శ్రీనివాస రావు, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ ఎన్. కనకారావు, తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో, వైద్య, ఆరోగ్య, విద్యుత్, పోలిస్ మరియు ఇతర అధికారులు

# పెద్దాపురంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

## -ముఖ్య అతిధిగా పాల్గొన్న సిఐ అంకబాబు

పెద్దాపురం,( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



పెద్దాపురం పట్టణంలో స్థానిక మరిడమ్మ దేవస్థానం వద్ద ఉన్న పార్క్ నందు వాకర్స్ సభ్యుల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా క్రైమ్ సిఐ అంకబాబు పాల్గొని, శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, మాట్లాడుతూ ఇప్పటి సమాజంలో శివాజీ మహారాజ్ను స్ఫూర్తిగా తీసుకోవాలని, హిందూ ధర్మ పరిరక్షణకు, దేశభక్తికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని, తన రాజ్యంలో ఆడవాళ్ళను, తమ శత్రురాజ్య స్త్రీలను తన తొబుట్టువులుగా భావించి, పసుపు, కుంకుమ, చీరలు. ఇచ్చేవారని అటువంటి ధీరుడు మన భరతఖండంలో జన్మించడం మన అదృష్టమని తెలిపారు. విశ్రాంత లెక్చరర్ జోశ్యుల కృష్ణబాబు శివాజీ గొప్పదనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ధార్మిక సామాజిక పరిషత్ రాష్ట్ర కార్యదర్శి రేపాక ప్రసాద్, వీరబాబు, బాలకృష్ణ, సతీష్, అల్లు ప్రసాద్, శ్రీరాం ప్రకాష్ గణేష్,

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో మంత్రి సంధ్యారాణి.

సాలూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




సాలూరు:- చత్ర ఆపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని సందర్భంగా సాలూరు పట్టణంలో శివాజీ సెంటర్,లో ఉన్న విగ్రహంవద్ద నుండీ మెయిన్ రోడ్డు పట్టణ పుర వీధులమీదుగా బైక్ ర్యాలీ శోభాయాత్ర,విజయవంతంగా సాగింది. చత్రపతి శివాజీ జయంతి వేడుకలను సాలూరు పట్టణ హైందవ దర్మసేన హిందూ దర్మసేన, పట్టణ యువత వారిఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్త్రీశిశు సంక్షేమ గిరిజన సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి. హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈసందర్భంగా మంత్రి సంధ్యారాణి.మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహరాజ్ హిందూ ధర్మ పరిరక్షణ కొరకు శివాజీ మహారాజ్ అంకిత భావంతో పనిచేసిన శివాజీ సేవలు ఎనలేనివని కొనియాడారు.హిందూ సామ్రాజ విస్తరణకు చత్రపతి మహారాజ్ శివాజీ చూపిన చొరవతో నేటికీ మనదేశం హిందూదేశంగా ఉందని కొనియాడారు.చత్రపతి శివాజీ తన తల్లి జీజీయ భాయి స్ఫూర్తితో హిందూ సామ్రాజ విస్తరణకు కాపాడిన గొప్పవ్యక్తి చత్రపతి శివాజీ అనిఅన్నారు.స్త్రీలను తన తోబుట్టువులుగా భావించిన గొప్పసంస్కరణ వ్యక్తి ఛత్రపతి శివాజి అని,మంత్రి సంధ్యారాణి. తెలిపారు.ఈకార్యక్రమంలో సాలూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.అప్పలనాయుడు.సాలూరు పట్టణ హైందవ ధర్మసేన హిందూ ధర్మసేన,పట్టణ యువత, నాయకులు పెద్దలు

# ఎస్.డబ్ల్యూ.పి.సి. షెడ్ల నిర్వహణపై సమీక్ష

పెద్దాపురం,( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



పంచాయతీరాజ్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డి.శ్రీలలిత సూచనలతో పెద్దాపురం మండలం అన్ని గ్రామాలలో ఎస్.డబ్ల్యూ, పి.సి. షెడ్ల నిర్వహణ, ప్రతీ ఇంటి నుండి తడిచెత్త, పొడిచెత్త, గ్రీన్ అంబాసిడర్స్ ద్వారా కలెక్ట్ చేసి, గ్రామంలో సంపద తయారీ కేంద్రం వద్దకు తరలింపుపై ఇన్చార్జి ఇఓ %ఆ% పిఆర్డి బి.వి.వి.రమణ పంచాయతీ సెక్రటరీలతో మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరికి సంపద కేంద్రం గురించి విరివిగా తెలియజేయవలసిన బాధ్యత పంచాయతీ సిబ్బందిపై ఉందని, దీనికి సంబంధించి పంచాయతీ సెక్రటరీలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు త్వలికి దొరబాబు, సుభాని, శ్యామలాదేవి, కళావతి, బషీర్, పలువురు సెక్రటరీలు, పాల్గొన్నారు

# ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ ను పొందిన..

## మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం.....

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి,సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ లను.. ప్రత్యేకంగా అభినందించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి.. (రెవెన్యూ) ఆర్ పి సిసోడియా..

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ ను అందుకుంది.రెవెన్యూ, సాధారణ పరిపాలన, విపత్తు నిర్వహణ తదితర పాలనా విషయాలకు సంబంధించి, ఐఎస్ఓ 9001:2015 ప్రమాణాలను అనుసరిస్తూ, నాణ్యతతో కూడిన సేవలను ప్రజలకు అందించడాన్ని హైదరాబాదుకు చెందిన గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గుర్తించింది. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయానికి 17 ఫిబ్రవరి 2025న, ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ను అందించింది.బుధవారం ఉదయం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి మదనపల్లికు విచ్చేసిన ఆర్ పి సిసోడియాకు, జిల్లా కలెక్టర్ శ్రీధర్






చామకూరి,మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ లు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం అందుకున్న ప్రతిష్టాత్మక ఐఎస్ఓ 9001:2015 ఫోటో ఫ్రేమును అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి,సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ లను ఆర్ పి సిసోడియా, ప్రత్యేకంగా అభినందించారు.

# మసీదులో విధులు నిర్వహిస్తున్న ఇమాములు..

## మౌజన్ల కు గౌరవ వేతనాలు మంజూరు చేసిన..

## సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్.

## మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు ఎంఏ షరీఫ్ లకు కృతజ్ఞతలు..

## తెలిపిన టిడిపీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్ ఏ. మస్తాన్..

## సర్పంచుల సంఘం మాజీ కార్యదర్శి పటాన్ ఖాదర్ ఖాన్.

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మసీదుల్లో విధులు నిర్వహిస్తున్న ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనాల కోసం రూ.45 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ ప్రతిష్టాత్మక నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10,000 మందికి లబ్ది చేకూరుతుంది,5,000 మంది ఇమాములు, 5,000 మంది మౌజన్లు గత ఆరు నెలల గౌరవ వేతనాన్ని అందుకోనున్నారు.

ఈ నిధుల మంజూరులో కీలకపాత్ర పోషించిన రాష్ట్ర మైనార్టీ సంక్షేమ., న్యాయ శాఖ మంత్రి నశ్యం మహ్మద్ ఫరూక్., మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు ఏం. ఏ షరీఫ్ లకు మదనపల్లి నియోజకవర్గ టీడీపీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్ ఏ మస్తాన్, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఏ మస్తాన్, పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ "చంద్రన్న ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని, ముస్లిం మతగురువుల గౌరవ వేతనాల కోసం రూ.45 కోట్లు







విడుదల చేయడం సంతోషమన్నారు. మైనారిటీల సంక్షేమానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనారిటీల సంక్షేమాన్ని ప్రాముఖ్యతనిస్తూ మీరిచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మస్తాన్, పటాన్ ఖాదర్ ఖాన్ తెలిపారు.అదే విధంగా ముస్లింలు సహా అన్ని వర్గాల అభివృద్ధికి మీ పాలన అంకితభావంతో కొనసాగాలని, మైనారిటీలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు అమలు చేసేలా ఆశిస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి ఫరూక్ ను ఘనంగా సన్మానించి ముస్లింల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి అందరూ కృషి చేయాలి

## ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కాకినాడ జిల్లా జగ్గంపేట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో బుధవారం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం,





జనసేన, బిజెపి కూటమి పార్టీలు బలపరిచిన పేరాబత్తుల రాజశేఖరంకు మద్దతుగా ఎన్నికల నిర్వహించిన కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల బాబు, జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మన కూటమి అభ్యర్థి అయిన పేరాబత్తుల రాజశేఖరం ని అత్యధిక మెజారిటీ తో గెలిపించడానికి కృషి చేయాలనీ ప్రతి ఓటరు ను కలిసి మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు వెజినరీ నాయకుడు చంద్రబాబు, పాలనా దక్షకుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి విజయంతో కూటమి పార్టీకి తిరుగు లేదని నిరూపించాలన్నారు. ఈ కార్యక్రమములో ఎస్వీఎస్ అప్పలరాజు, రాయవరం శ్రీను, ఉలిసి ఐ రాజు, మరిచే రామకృష్ణ, మొగిలి గంగాధర్, సత్యం రాజా కుటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిమ్మనపల్లి తహసీల్దార్ గా అమర్ నాథ్ బాధ్యతల స్వీకరణ..

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

నిమ్మనపల్లి మండల తహసీల్దార్ గా కే. అమర్ నాథ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన రాజంపేట నియోజకవర్గం, నందలూరు తహసీల్దార్ గా పనిచేస్తూ నిమ్మనపల్లి మండల తహసీల్దార్ గా బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీల్దార్ గా పనిచేసిన ధనాంజయులు మదనపల్లి తహసీల్దార్ గా బదిలీపై వచ్చారు.



ఇక్కడ తహసీల్దార్ గా పనిచేసిన ఖాజాబీ నిమ్మనపల్లి మండలానికి బదిలీ చేశారు. కానీ ఆమె విధుల్లో చేరక పోవడంతో తహసీల్దార్ గా అమర్ నాథ్ ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నియమించారు. మండలంలో అక్రమ ఇసుక, మట్టి రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచుతామని అమర్ నాథ్ తెలిపారు. వాల్టా చట్టాన్ని పొగడ్బందీగా అమలు చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా రైతుల భూ సమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, వన్ బి, అడంగల్ వంటి సమస్యల పైన త్వర తగితిన చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఎవరు కానీ మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవాలని సూచించారు.

# సామర్లకోట కుమార భీమేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి కి ఘనంగా ఏర్పాట్లు.

సామర్లకోట:( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

కాకినాడ జిల్లా సామర్లకోట కుమారభీమేశ్వర దేవస్థానంలో ఈ 2025 సంవత్సరంలో ఈనెల 26వ తేదీ మహాశివ రాత్రి నీ పురస్కరించుకొని ఈ నెల 24వ తేదీ నుండి మార్చి నెల ఒకటో తేదీ వరకు ఆరు రోజులపాటు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో బల్ల నీలకంఠం తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ న స్వామి



అమ్మవార్ల కళ్యాణం, 26వ తేదీ బుధవారం మహా శివరాత్రి అదే రోజు రాత్రి 10 గంటలకు లింగోద్భావం, ఈనెల 27 తేదీ సాయంత్రం రెండు గంటల నుండి సామర్లకోట గాంధీ బొమ్మ సెంటర్ నుండి రథోత్సవం, చివరగా మార్చి నెల ఒకటో తేదీన పుష్పోత్సవం జరుగుతాయని ఇవో తెలిపారు. గత సంవత్సరంలో సుమారు 50,000 మంది వరకు భక్తులు దర్శనం చేసుకున్నారని ఈ సంవత్సరం కూడా 60,000 నుండి 70,000 వరకు భక్తులు దర్శనానికి వస్తారని అంచనా వేశామన్నారు. అలాగే దేవస్థానం ఎదురుగా ఉన్న కోనేరులో పాత నీరును తొలగించి బ్లీచింగ్ చెల్లి కొత్తనీరు పెట్టే ఏర్పాటు చేశామని అలాగే దర్శనానికి ఎటువంటి ఆటంకం లేకుండా సుమారు 200 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని అలాగే చిన్నపిల్లలకు పాలు ఉచితంగా పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామన్నారు. అలాగే దర్శనానికి వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేసామని అన్నారు. ఈ తీర్థ మహోత్సవంలో పలు స్వచ్ఛంద సంస్థలు తమ సేవలు వినియోగించుకుంటారని ఈవో నీలకంఠం తెలిపారు.

# కష్టాల్లో ఉన్న పలువురిని పరామర్శించి, ఆర్థిక సాయం చేసిన కంబాల శ్రీనివాసరావు

గోకవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

కష్టాలతో బాధపడుతున్న మండలంలోని పలువురిని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం చేసారు. గోకవరం గ్రామానికి చెందిన గోపిశెట్టి మణికంఠ గురుస్వామి ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను కంబాల శ్రీనివాసరావు బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రామసేన ఉపాధ్యక్షులు, బీజేపీ దళిత నాయకుడు వరసాల ప్రసాద్,





పరామర్శించి, మణికంఠ స్వామి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అలాగే ఏఆధారం లేని ఉడుకుల లక్ష్మి, కర్ణం సావిత్రమ్మ, కోడిచుక్కల సూర్యచంద్రమ్మ అనే ముగ్గురి వృద్ధురాలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేసి, ప్రతి నెల పది కిలోల బియ్యాన్ని ఉచితంగా అందజేస్తామని తెలిపారు. అనంతరం రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన అంచురి వీరబాబు అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో వెన్నెముక దెబ్బతిని గత నెల రోజులు నుంచి మంచానికే పరిమితమయ్యాడు. వైద్య ఖర్చులకోసం కుటుంబ సభ్యులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కంబాల శ్రీనివాసరావు ఎర్రంపాలెం గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి గాయపడిన వీరబాబు పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. వైద్య ఖర్చు కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అదే గ్రామంలోని స్వామిరెడ్డి అర్జున్ అనే వ్యక్తి ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను కంబాల శ్రీనివాసరావు పరామర్శించి, కార్యం నిమిత్తం పదివేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే గ్రామంలోని జి. కృష్ణ ఆయన భార్య అప్పల నర్సమ్మ హార్ట్ పేషెంట్, కిడ్నీలకు ఇన్ఫెక్షన్ వచ్చి బాధపడుతుంది. ఆమెను పరామర్శించి, ధైర్యం చెప్పారు. తమ తరపున వైద్య ఖర్చులకోసం సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, ఉంగరాల మణిరత్నం, దేశాల నరేష్, గణేష్, బలిజ బాబురావు, బీజేపీ దళిత యువత తదితరులు పాల్గొన్నారు..

# ఉమ్మడి కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

## అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావుడీసీ చైర్మన్ ముద్దం భోగేశ్వరావు



కలిదిండి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
ఈనెల 27వ తేదీన జరగనున్న ఉమ్మడి కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన బిజెపి కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విద్యాసంస్థల అధినేత మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించమని కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో కూటమి నాయకులతోకలసి పట్టబద్రుల ఓట్లను అభ్యర్థించారు పట్టబద్రులందరూ రాజేంద్ర ప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటి అంకె వేసి అత్యధిక మెజార్టీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించి పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను నిరుద్యోగ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అం డ్రాజు దుర్గారావు తిరుమాని గోపాల కృష్ణ ఒడుగు గణపతి కోకా తాతయ్య వాటాల పోతురాజు వాతాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# శివాజీ చరిత్ర నీతి,ధర్మం, దేశభక్తి , వంటి విలువలను మనకి నేర్పింది.






కె .కోటపాడు **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
చత్రపతి శివాజీ ని యువత ఆదర్శంగా తీసుకోవాలని 1630 ఫిబ్రవరి 19న శివ్నేరి కోటలో జన్మించిన ఆయన మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారు. తల్లి జీజాబాయి నుండి నీతి, ధర్మం, దేశభక్తి వంటి విలువలను నేర్చుకున్నారని అవి మనం నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ రామారావు అన్నారు. శివాజీ జయంతి సందర్భంగా స్థానిక విలేకరులు ఆధ్వర్యంలో కె. కోటపాడు మెయిన్ రోడ్ లో గల శివాజీ జయంతి వేడుకలకు తిరుమల పోలి క్లినిక్. అధినేత డాక్టర్ రామారావు విగ్రహానికి పూలమాలను వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ శివాజీ చిన్నతనం నుండే తాత దాదాజీ కొండ దేవ్ యాదవ్ వద్ద యుద్ధ విద్యలు, రాజనీతి అభ్యసించారనీ. 16 సంవత్సరాల వయసులోనే తొరణ కోటను స్వాధీనం చేసుకోవడంతో ఆయన వీరగాథ ప్రారంభమైందనీ. గెరిల్లా యుద్ధ తంత్రాలతో ఆయన మొగల సామ్రాజ్యాన్ని స్వాధీనం చేసుకున్నారని అన్నారు. హిందూ స్వరాజ్య స్థాపన కోసం పాటుపడ్డ శివాజీ, ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఆయన పరిపాలనలో అన్ని మతాల ప్రజలకు సమాన గౌరవం లభించేదనీ తెలియజేశారు. శివాజీ మహారాజు నాయకత్వం, ధైర్యసాహసాలు, ప్రజాహిత కార్యక్రమాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం. ఆయన జీవితం నుండి దేశభక్తి, ధర్మపాలన, సమానత్వం వంటి విలువలను నేర్చుకోవచ్చు.అని డాక్టర్ రామారావు అన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు ధర్మారావు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని అనుకోరారు. ఈ కార్యక్రమంలో విలేకరులు వేగి రామారావు నాగిరెడ్డి శ్రీనివాసరావు, రామకృష్ణ, అర్జున్ రావులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎల్టీఆర్ చట్టం ఉల్లంఘన అవుతుంది,పట్టించుకొండి:ఆదివాసీ జెఏసి




కొయ్యూరు **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
ఎమ్మెల్యే ఎల్టీర్ చట్టం (భూబదాలయింపు నిషేధ చట్టం)ఉల్లంఘన అవుతుంది పట్టించుకొండని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు సూచించారు.భూబదాలయింపు నిషేధ చట్టమైన 1/70 చట్టం సవరణ చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రంలో ఏజెన్సీ బంద్ ని ప్రకటించిన నేపథ్యంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి,చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సవరణ చేయమని,ఆదివాసీల చట్టాలను గౌరవిస్తామనీ,పరిరక్షిస్తామని ప్రకటించారు.ప్రభుత్వాధినేత ముఖ్యమంత్రి ప్రకటన చేసిన వారం రోజుల్లో 5 వ షెడ్యూల్డ్ ప్రాంతంలో పూర్తిగా 1/59,1/70 చట్టాలు అమలులో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం ఆడాకులలో 27 మంది,ఆర్. కొత్తూరులో 8 మంది గిరిజనేతర రైతులు తాము సాగుచేసుకొంటున్న భూములను వెబ్ ల్యాండ్ లో నమోదు చేసి,ఈ-పాస్ పుస్తకాలు ఇవ్వాలని కలెక్టర్ ని కోరడంతో ఆఘామేఘాల మీద రెవెన్యూ శాఖ గ్రామ సభ ఏర్పాటుకు సంసిద్ధతమైతే,5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులతో గ్రామ సభ ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని జనవరి నెలలో ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసిగా అడ్డుకొంది.ప్రభుత్వం నిర్వహించే సభలు,సమావేశాలకు 3 రోజుల ముందుగానే పత్రిక ప్రకటన చేయాల్సి ఉంది,కానీ ఈ నెల 18వ తారీఖున ఆడాకుల గ్రామంలో గ్రామ సభ ఉందని 17వ తారీఖున పత్రిక ప్రకటన చేయడం దేనికి సంకేతం,మరో వైపు ఎమ్ఎల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అయినా సభ నిర్వహించారు.ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి కొయ్యూరు మండల కమిటీ కన్వీనర్ సాగిన సంజీవ్,కోకన్వీనర్ ఉల్లి సూరిబాబు,జిల్లా కోకన్వీనర్ పాడి లోవరాజు,అశోక్ లాల్,పద్మశ్రీను,శ్యామల వరలక్ష్మి ఇంటలెక్చువల్ సభ్యుడు పాపారావు తదితరులు ఆ సభకు హాజరై 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వడం చట్ట ఉల్లంఘన అవుతుందని,ఎట్టి పరిస్థితిలోను పట్టాలు ఇవ్వొద్దని సభలో తహశీల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యేగా ఎందుకు స్పందించడం లేదని,ఉద్యమాలకు పేటెంట్ హక్కులు మావేనని చెప్పుకునే కమ్యూనిస్టులు ఎక్కడ కనిపించడం లేదు.భూబదాలయింపు నిషేధ చట్టం విషయంలో అయ్యన్న వ్యాఖ్యాలకు రియాక్ట్ అయ్యి, ఆడాకుల ఆదివాసేతరులకు సపోర్ట్ గా ఉండవద్దని హితవు పలుకుతూ,5 వ షెడ్యూల్డ్ భూభాగం కాపాడు కోవల్సిన భాధ్యత ప్రతి ఆదివాసీ పైన ఉందని,తేడా వస్తే పోరాటానికి సిద్ధంగా ఉండాలని రాజబాబు పిలుపునిచ్చారు.

# రహదారి బాగుచేయాలని అనేక సందర్భాల్లో ప్రత్యక్షంగా , పరోక్షంగా తెలియపరచినప్పటికీ స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు

## అర్జున్ రెడ్డి,-సామాజిక సేవకుడు




కొయ్యూరు **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం, కొమ్మిక, కంతారం, బాలారం, బకులూరు, ఆడాకుల, ఆర్ కొత్తూరు 6 పంచాయితీల గ్రామాల ప్రజలు నిరంతరం ప్రయాణం చేసే రహదారి నాణ్యమైన నిర్మాణం లేకపోవడంతో వర్షాలు కురవడం వలన శిధిలావస్థకు చేరింది. ఈ రహదారి బొర్రంపేట, గింజర్తి గ్రామాల నడుమ ఉంది. గత ఐదేళ్ల నుంచి అనేక రూపాల్లో అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తెలియజేసినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల స్పందన శూన్యమని సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొయ్యూరు మండల కేంద్రానికి 6 పంచాయితీల ప్రజలు ఇదే రహదారి గుండా ప్రయాణం చేస్తుంటారని, రహదారి పాడవడంతో ప్రజలు,ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అర్జున్ రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, ఈ రహదారిని బాగుచేయాలని అర్జున్ రెడ్డి డిమాండ్ చేశారు.

# పేరా బత్తుల రాజశేఖర్ కి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలి



కాకినాడ రూరల్**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం గురజనాపల్లి, కరప, ఆరట్లకట్ట గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి శ్రీ పేరా బత్తుల రాజశేఖర్ గారికి మద్దతుగా ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి, కూటమి ప్రభుత్వం గడచిన 6 నెలల కాలం లో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు,డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆంధ్రప్రదేశ్ రాష్టం లో చేసిన అభివృద్ధి చెబుతూ ఓటును అడిగాలని, మొదటి ప్రాధాన్యత ఓటును పేరా బత్తుల రాజశేఖర్ గారికి వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని, రూరల్ నియోజకవర్గం పరిశీలకులురాష్ట్ర ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య చైర్మన్ శ్రీ సీతంరాజు సుధాకర్ గారు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కుడిపూడి సత్తిబాబు గారు, రాష్ట్ర టీడీపీ నాయకులు వి వై దాసు గారు,నూరుకుర్తి వెంకటేశ్వర రావుగారు,పెంకే శ్రీనివాస్ బాబు గార్ల తో కలిసి ప్రచారం నిర్వహించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ గారు..ఈ ప్రచారంలో ఎన్నికలలో ఓటు ఏ విధంగా వేయాలి అవగాహన తోపాటు ఎమ్మెల్సీ అభ్యర్థి గెలిపించాలని ఆయన కోరారు. రాష్టంలో ఈ ఎన్నికలు చాలా కీలకమైనవని, సూపర్ సిక్స్ పథకాలకు పూర్తిగా నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేస్తారని. ప్రతి గ్రామంలోనూ పట్టభద్రులు ఎంతమంది ఉన్నారు తెలుసుకుని వారిని ఓటు వేయించవలసిన బాధ్యత మనపై ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు..

# అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆకస్మిక పర్యటన.



కె.కోటపాడు:**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
మండలం లోఅనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీం సిన్హా మండలం లో ఏ. కోడూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాటిపై విస్తృతంగా అవగాహన కనిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలను మహిళా పోలీసుల సహాయంతో కట్టడి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరిగా అమలు చేయాలనీ తెలిపారు.గంజాయి అక్రమ రవాణ ను కట్టడి చేయాలన్నారు. చెడు నడతగల వారి పైన రౌడీషీటర్ల పైన ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు ఏ.కోడూరు ఎస్సై లక్ష్మీనారాయణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హృదయ సంబంధ సమస్యతో ఉపాధ్యాయుడు మృతి




కొయ్యూరు**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
బాలరాం జెడ్ పి హెచ్ స్కూల్ పీఎస్ ఉపాధ్యాయుడు మృతి. కొయ్యూరుమండలం బాలరం జడ్పీ హై స్కూల్ లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న తుచ్చ దేముడు మాస్టారు హృదయ సంబంధ సమస్యతో ఈ రోజు ఉదయం నర్సీపట్నం లో తీవ్ర అస్వస్తత కు గురై మృతిచెందారు. ఆయన కొద్ది సంవత్సరాలుగా హృదయ సంబంధ సమస్యతో బాధపడుతున్నారు.ఇప్పటికే మూడు సార్లు ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగాయి.మరోసారి ఆపరేషన్ అవసరం అవగా కుటుంబ సభ్యులు ఆ ప్రయత్నాలు చేస్తుండగా ఈ రోజు మరణించారు.ఆయనకు భార్య ఇద్దరు కుమారులు వున్నారు.ఆయన భార్య నర్సీపట్నం గర్ల్స్ హై స్కూల్లో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు

# కొయ్యూరు మండలం కంతారం ప్రభుత్వ హాస్పిటల్ లో ఇక తొలగించని జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీలు






కొయ్యూరు **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
కొయ్యూరు మండలం కంతారం ప్రభుత్వ హాస్పిటల్ లో ఇక తొలగించని జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీలు అంతాడ సచివాలయంలోని జగన్ మోహన్ రెడ్డి ఫోటోలు తొలగించలేదు ప్రభుత్వ హాస్పిటల్లో సిబ్బంది ఇంకా వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నట్టు భ్రమలో ఉన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతుంది కానీ ఇంకా జగన్మోహన్ రెడ్డి ఫోటోలను తొలగించలేదు ఇవి తక్షణమే తొలగించాలి కొయ్యూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జి తోట దొరబాబు

# ఏయూలో గుట్టుగా బదిలీలు..!

**ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఆంధ్ర విశ్వ విద్యాలయంలో బదిలీలు**
**ముగ్గురు అధికారులను బదిలీ చేయడంతోపాటు మరో అధికారికి కీలక విభాగంలో పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిసింది.**
**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారానికి సంబంధించిన వివ రాలు**
**వర్సిటీలోని రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే ఒక అధికారిని అకడమిక్ స్టాఫ్ కాలేజీకి బదిలీ చేశారు.**
**అకడమిక్ స్టాఫ్ కాలేజీకి రిజిస్ట్రార్ కార్యాలయ అధికారి**
**మరో ఇద్దరికి కూడా కీలక స్థానాలు**
**ఐపీఆర్‌లో రీసెర్చ్ అసోసియేట్‌గా మరొకరికి అవకాశం**
**ఉన్నతాధికారిని ప్రశ్నించిన సీనియర్లు**

విశాఖపట్నం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఆంధ్ర విశ్వ విద్యాలయంలో బదిలీలు నిర్వహించినట్లు తెలిసింది. ముగ్గురు అధికారులను బదిలీ చేయడంతోపాటు మరో అధికారికి కీలక విభాగంలో పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారానికి సంబంధించిన వివ రాలు ఇలా ఉన్నాయి. వర్సిటీలోని రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే ఒక అధికారిని అకడమిక్ స్టాఫ్ కాలేజీకి బదిలీ చేశారు. ఆయనతోపాటు మరో ఇద్దరు అధికారులను ప్రస్తుతం పనిచేస్తున్న విభాగాల నుంచి కీలక విభాగాలకు బదిలీ చేశారు. ఈ ప్రక్రియ వారం రోజుల కిందట చేపట్టినప్పటికీ ఎన్నికల కోడ్‌కు ముందే చేసినట్టు ఉత్తర్వుల్లో చూపించారు. అలాగే, సోషల్ వర్క్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్‌కు అత్యంత కీలకమైన ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (ఐపీసీ)లో రీసెర్చ్ అసోసియేట్ బాధ్యతలను సదరు ఉన్నతాధికారి అప్పగించినట్టు తెలిసింది. దీనిపై ఉన్నతాధికారిని వర్సిటీకి చెందిన కొందరు సీనియర్ ప్రొఫెసర్లతోపాటు రిటైర్డ్ ప్రొఫెసర్ ఒకరు ప్రశ్నించినట్టు తెలిసింది. ఈ తరహా నియామకాలు ద్వారా వర్సిటీకి చెడ్డపేరు వస్తుందని చెప్పినట్టు తెలిసింది. రిజిస్ట్రార్‌కు కూడా ఈ విషయాన్ని తెలియజేసినట్టు చెబు తున్నారు. ఐపీఆర్‌కు ఇన్‌చార్జి డైరెక్టర్‌గా ప్రస్తుతం రిజిస్ట్రార్ వ్యవహరిస్తున్నారు. ఆయనకు తెలియకుండానే ఈ నియా మకం చేశారు. అక్కడ




పనిచేసే మరో అధికారి రిజిస్ట్రార్‌కు విషయాన్ని తెలియజేయగా...సీనియర్ అసిస్టెంట్‌ను పిలిచి తెలుసుకున్నట్టు తెలిసింది. ఆ నియామకాన్ని నిలుపుదల చేయాలని తాజాగా ఆదేశించినట్టు చెబుతున్నారు.

పరిశోధకుల ఆందోళన కారణం అదేనా.?

టీడీఆర్ హబ్‌లో ప్రవేశాలు పొందిన పరిశోధక విద్యార్థులు కొందరు రెండు రోజుల కిందట ఆందోళన చేశారు. అది మాజీ వీసీ ప్రసాదరెడ్డి సూచనలతో వర్సిటీలోని మరో అధికారి అండదండలతో జరిగిందన్న ప్రచారం ఉంది. ఈ ప్రక్రియను నిలుపుదల చేయాలని ఉన్నత విద్యా శాఖ నుంచి ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో వర్సిటీ ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకే ఆందోళనకు పురిగొల్పినట్టు చెబుతున్నారు. అయితే, దీనిని పరిశోధక అభ్యర్థులు తోసిపుచ్చుతున్నారు. తమకు అన్యాయం జరిగింది కాబట్టే ఆందోళన చేశామని పేర్కొంటున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మకు టీడీపీ, జనసేన మద్దతు

**ఆయన గెలుపు కోసం క్యాడర్ కృషిచేయాలని**
**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు**
**బీజేపీ నాయకులతో కూడా చర్చిస్తున్నట్టు వెల్లడి**
**పోటీ నుంచి తప్పుకున్న సుంకరి శ్రీనివాసరావు**
**రఘువర్మకు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటన**



విశాఖపట్నం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మకు తెలుగుదేశం, జనసేన పార్టీలు మద్దతు ఇవ్వనున్నట్టు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. బుధవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఉత్తరాంధ్ర సమస్యలపై పోరాటం చేసే వ్యక్తిగా రఘువర్మకు పేరు ఉందన్నారు. ఈనెల 27న జరగనున్న ఎన్నికల్లో రఘువర్మ గెలుపునకు టీడీపీ, జనసేన క్యాడర్ కృషిచేయాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బీజేపీ కూడా మద్దతు పలికేలా ఆ పార్టీ నాయకులతో చర్చిస్తున్నామన్నారు. విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ రఘువర్మకు వంటివారు శాసన మండలిలో ఉంటే విద్యా రంగ సంబంధమైన అంశాలపై మంచి నిర్ణయాలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న సుంకరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం, మంత్రి నారా లోకేశ్ సూచన మేరకు బరి నుంచి తప్పుకుని రఘువర్మకు మద్దతు ఇస్తున్నానని ప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగిసినందున సాంకేతికంగా ఉపసంహరణకు అవకాశం లేదన్నారు. బ్యాలెట్‌లో తన పేరు ఉన్నప్పటికీ తనకు ఎవరూ ఓటు వేయవద్దన్నారు. తన బదులు రఘువర్మకు ఓటు వేయాలని కోరారు.

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ ఒక పర్యాయం శాసన మండలి సభ్యునిగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషిచేశానని, మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. తనకు తెలుగుదేశం, జనసేన మద్దతు ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయ ఓటర్లు తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టభద్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పిసా శిక్షణ తరగతులు

కొయ్యురు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)






కొయ్యూరు మండలంలో ఈరోజు షెడ్యూల్ ప్రకారంగా జరగబోవు పిసా శిక్షణ తరగతులలో భాగంగా మండల పరిధిలో గల బుధరాళ్ళు, బంగారంపేట, కొయ్యూరు, ముంప, మర్రివాడ పంచాయితీ లో గల ప్రతి స్వయం సహాయక సంఘాల లో ఒక సభ్యులు, రెండు బ్యాచ్లకు 209 గాను 198 మంది హాజరయ్యారు, రేపటి షెడ్యూల్ ప్రకారంగా హాజరవ్వాల్సిన పంచాయతీ పరిధి ప్రతి స్వయం సహాయక సంఘం నుంచి ఒకరు తప్పనిసరిగా హాజరవ్వాలని , కొయ్యూరు మండల ఏ పి ఎం వెలుగు వారికి ఆదేశించారు.

# వైద్య సేవలు సకాలంలో అందజేయాలి

## జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్

పరవాడ,( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



కన్నూరు విలేజ్ హెల్త్ క్లినిక్ ని జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం బుధవారం సందర్శించి ఆరోగ్య కార్యక్రమాలు ఎలా అమలు చేస్తున్నది పరిశీలించారు. గర్భిణీ స్త్రీలను గుర్తించి సకాలంలో వారికి వైద్య సేవలు అందించే విధంగా చూడాలన్నారు. ఆసుపత్రిలోనే సురక్షిత కాన్పులు జరిగే విధంగా ఎ.ఎన్.ఎమ్, ఆశాలు ప్రణాళిక తయారు చేయాలని తెలిపారు. జన్మించిన ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలి. ఆసుపత్రిలో సురక్షితమైన కాన్పులు జరిగే విధంగా చూడాలి. మాతృ శిశు మరణాలు జరగకుండా సకాలంలో వైద్య సేవలు అందజేయాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి యాప్ లో అప్లోడ్ చేసి సీజనల్ వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని టాస్క్ ఫోర్స్ బృందం ఆరోగ్య సిబ్బందికి పలు ముఖ్యమైన సూచనలు ఇవ్వడం జరిగినది. అనంతరము ఆన్ లైన్ లో ఆరోగ్య సేవలు అమలవుతున్న తీరును పరీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ జగదీష్,స్టాటికల్ ఆఫీసర్ రామచంద్రరావు, కోఆర్డినేటర్ జనార్ధన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎమ్.ఎస్.ఎస్.సాయిరాం, పి.హెచ్.ఎన్.జానకి రామన్,యు.డి.సి.ఆనంద్ కుమార్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 1,140 మందికి వీఆర్ఎస్

**స్టీల్‌ప్లాంటు యాజమాన్యం ఆమోదం**
**నెల రోజుల గడువుతో నోటీసులు జారీ**
**ఒక్కొక్కరికి రూ.10 లక్షల నుంచి**
**రూ.50 లక్షల వరకూ వస్తాయని అంచనా**
**ఇప్పటికే రూ.500 కోట్లు మంజూరుచేసిన కేంద్రం**
**మరో 386 మంది దరఖాస్తులు తిరస్కృతి**

విశాఖపట్నం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

విశాఖపట్నం స్టీల్ ప్లాంటులో 1,140 మంది ఉద్యోగుల స్వచ్ఛంద పదవీ విరమణకు యాజమాన్యం అనుమతించింది. ఈ మేరకు వారందరికీ నెల రోజుల గడువుతో బుధవారం ఆన్‌లైన్‌లో ముందస్తు నోటీసులు జారీచేసింది. గత నెలలో వీఆర్ఎస్‌కు సంబంధించి యాజమాన్యం ప్రకటన చేయగా, మొత్తం 1,613 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించిన కమిటీ వారిలో 1,140 మంది అర్హులని తేల్చింది. మరో 386 మందికి అర్హత లేదని దరఖాస్తులు తిరస్కరించింది. ఇంకొక 87 మంది ఉద్యోగులు అర్హులు అయినప్పటికీ ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు ఆ ఉద్యోగులు తమకు అవసరమని, వారికి వీఆర్ఎస్ ఇవ్వవద్దని సూచించడంతో పెండింగ్‌లో పెట్టింది. ఆ 87 మందిలో ఎవరైనా కుటుంబ అవసరాల రీత్యా వీఆర్ఎస్ అవసరమని అప్పీల్ చేసుకుంటే పరిశీలించి ఆమోదించే అవకాశం ఉంది.

ఇదిలావుండగా వీఆర్ఎస్ నోటీసులు జారీ చేసిన ఉద్యోగులకు యాజమాన్యం కొన్ని సూచనలు చేసింది. సెటిల్‌మెంట్ జరిగేలోపు నెలకు నాలుగు రోజుల కంటే ఎక్కువ సెలవులు పెట్టకూడదని స్పష్టం చేసింది. అలా చేస్తే జీతంలో కోత వేస్తామని హెచ్చరించింది. అత్యవసరమైతే డైరెక్టర్ అనుమతితో అదనంగా మరో మూడు రోజులు తీసుకోవచ్చునని తెలిపింది. వీఆర్ఎస్ సెటిల్‌మెంట్ కోసం ఉక్కు మంత్రిత్వ శాఖ రూ.500 కోట్లు బ్యాంకుల్లో డిపాజిట్ చేసింది. ఉద్యోగుల సర్వీస్, మిగిలిన కాలాన్ని బట్టి ఒక్కొక్కరికి కనీసం రూ.10 లక్షల నుంచి గరిష్ఠంగా రూ.50 లక్షల వరకూ వచ్చే అవకాశం ఉందని యూనియన్ నాయకులు చెబుతున్నారు. మంత్రిత్వ శాఖ ఇచ్చిన రూ.500 కోట్లలో కొంత మొత్తం మిగిలే అవకాశం ఉందని అంటున్నారు.

కోర్టుల నుంచి నోటీసులు స్టీల్‌ప్లాంటు ఉద్యోగులు వారి వ్యక్తిగత అవసరాల కోసం వివిధ బ్యాంకులు, రుణ సంస్థల నుంచి అప్పులు తీసుకున్నారు. వాటికి నెల వారీ వాయిదాలు చెల్లిస్తున్నారు. కొందరు వీఆర్ఎస్ తీసుకొని వెళ్లిపోతే నెలసరి వాయిదాలు కట్టలేరని, వారు తమ రుణాలు పూర్తిగా చెల్లించిన తరువాత ఫైనల్ సెటిల్‌మెంట్ చేయాలంటూ ఆయా సంస్థలు కోర్టుల నుంచి నోటీసులు పంపుతున్నాయి. ఇలాంటివి ఇప్పటికే ఓ 30 వరకూ వచ్చినట్టు చెబుతున్నారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.